10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

సోమవారం 23 సెప్టెంబర్ 2024 పేజీలు 8



గాజులరామారం సర్కిల్-26 సిద్ది వినాయక నగర్‌లో.. స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చిన 5 అంతస్తుల అక్రమ నిర్మాణం..

# ముడుపులు ముట్టాయా..? చర్యలు గోవిందా..!

నర్సాపూర్ హైవే ఆక్రమించి "30 గజాలకు బదులు 95 గజాల్లో సెల్లార్‌తో అక్రమ నిర్మాణం.. ఆగష్టు-16న ఇలా..



నాడు..



నేడు

టౌన్‌ప్లానింగ్ అండతో.. సెల్లార్‌పై స్లాబ్ నిర్మాణం పూర్తి.. తాజా చిత్రం..

- అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్‌గా జీహెచ్ఎంసి సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్..
- దృష్టికి తీసుకెళ్ళినా..! బాధ్యతా రహితంగా సర్కిల్-26 డిప్యూటీ కమిషనర్ సమాధానం..
- అనుమతులు జారీచేసిన అధికారులు.. పర్యవేక్షణ విస్మరించి అక్రమార్కులకు సహకారం..

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, సెప్టెంబర్ 22:

జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ వ్యవస్థను సంబంధిత అధికారులు భ్రష్టుపట్టిస్తున్నారు..అక్రమ కట్టడాలను అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన టిజి-బిపాస్ చట్టాన్ని అబాసుపాలు చేస్తున్నారు.. అధికారుల దోపిడీకి అనుకూలంగా చట్టాన్ని మలుచుకుని, అనుమతులు జారీ చేసిమరీ దోచుకుంటున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. 2024 ఏప్రిల్ 27న 5 అంతస్తుల నిర్మాణం అక్రమం అంటూ సర్కిల్-26 స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసిన అధికారులు నేటికీ చర్యలు తీసుకోకపోవడం అవినీతి అధికారులకు నిదర్శనం.. చర్యలు తమకు సంబంధం లేదంటూ.. టాస్క్ ఫోర్స్ చర్యల పేరుతో 5 నెల్లుగా కాలయాపన చేయడమే కాక..! నిస్సిగ్గుగా సమాధానం చెప్పడం గమనార్హం.. హైవేను ఆక్రమించి అక్రమ సెల్లార్‌తో అక్రమ కట్టడాన్ని బహిరంగంగానే సహకరించి ప్రమాదకర నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని..! జీహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ ఇద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్నప్పటికీ..! పెన్ పవర్ దినపత్రిక వార్తా కథనాలతో దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. స్థానిక టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరు "దున్న పోతు మీద వర్షం పడిన" చందంగా తయారైందని సర్వత్రా విమర్శలు..

- టిజి-బిపాస్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న గాజులరామారం సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్..
- నర్సాపూర్ హైవేను ఆక్రమించి.. వర్షాకాలంలో సెల్లార్‌తో.. అక్రమ నిర్మాణం..
- ప్లాట్ సైజు 95 గజాలు..! నిర్మాణం చేపట్టాల్సింది మాత్రం 30 గజాలకే.. అక్రమ సెల్లార్ అదనం..!
- 30 గజాల ఇంటి అనుమతులతో ఆ 95 గజాల్లో అక్రమంగా కమర్షియల్ నిర్మాణ పనులు..
- గాజులరామారం సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌లో వసూల్ రాజాల సుధీర్ఘంగా విధుల నిర్వహణ..?
- వర్షాకాలంలో యధేచ్చగా అక్రమ సెల్లార్ నిర్మాణం.. 30 గజాలకు బదులు 95 గజాల్లో నిర్మాణం..
- గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 పరిధి నర్సాపూర్ హైవే రోడ్డులో ఈ వ్యవహారం..
- సూరారం సిద్ధం వినాయక నగర్‌లోని ప్రమాదకర అక్రమ నిర్మాణానికి స్పీకింగ్ ఆర్డర్లతో వసూళ్ళు..?

-2లో

## ఈతను పాఠ్యాంశంగా చేర్చాలి..

### పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవిందర్ ముదిరాజ్..



- విద్యార్థి దశనుండే.. ఈతపై అవగాహన కల్పించి, నీట మునిగి మరణాలు నియంత్రించాలి..
- పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌కి వినతిపత్రం అందజేసిన సామాజిక వేత్త..
- ఈత తెలిసిన విద్యార్థులకు మార్కులతో ప్రోత్సహిస్తే నీటిలో మరణాలు అరికట్టవచ్చు..
- సుమారు 15 ఏళ్ళుగా పోరాడుతున్న రవిందర్ ముదిరాజ్..

-3 లో

## అర్హులైన జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టాలి..

### యూనియన్‌లకు అతీతంగా ఈ ప్రక్రియ ప్రారంభించాలి:మోతె వెంకట్ రెడ్డి..

- సూరారం గ్రాంలోని విఐపి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయం..
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి హాజరయ్యారు..
- జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి పాల్గొన్నారు..
- ప్రతిక ఒక్క జర్నలిస్టు సహకరించాలని కోరిన జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు..

-4 లో




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి..

# ముడుపులు ముట్టాయా..? చర్యలు గోవిందా..!

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
Office of the Dy. Commissioner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

Speaking Order issued under TS-bPASS Act 2020 & GHMC Act 1955

No.5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024 Dt.27.04.2024

Sub: GHMC – T.P.Section – Circle No.26 – Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram – Speaking order issued under TS-bPASS Act 2020/ GHMC Act 1955– Regarding.

Ref: 1.This office permit No.NIL
2.This Office registered under UCIMS vide UC No.5066.
3.This office Show cause Notice No.5066/UC/TPS/C26/KPZ/GHMC/2024 dt: 18.04.2024.
4.Your Reply: Nil.

******

Whereas, it is to inform that you have made the following Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram, which is contrary to the provisions of TS-Bpass& GHMC Act and Bye- Laws made there under as given below.

Details of the deviations / unauthorized constructions:

1. You have not obtained the building permission from GHMC.
2. You have Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor without taking prior permission from GHMC and also not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.
3. This office is directing you to stop the unauthorized construction work and also directing you to not to proceed with any further construction activities.

Photograph of the unauthorized construction:



సిద్ధి వినాయక నగర్‌లోని ఐదంస్తుల అక్రమ నిర్మాణానికి అధికారుల స్పీకింగ్ ఆర్డర్..

In this regard, a show cause notice was issued to you vide reference 3rd cited, instructing to submit reply as to why action shall not be taken against the unauthorized construction TS-bPASS Act 2020/ GHMC Act 1955.

Further, it is also to inform that you have not submitted any reply to this office notice, which implies that you do not have any reply to say and you are admitting that the above mentioned unauthorized construction is being done by you knowingly, which is highly offensive and contrary to the provisions of TS-bPASS Act 2020/ GHMC Act 1955.

Hence, you are hereby directed to remove the unauthorized construction within (15) days from the date of receipt, failing which same will be removed departmentally and the expenses incurred will be recovered from you.

Dy. Commissioner
Gajularamaram Circle-26, GHMC

To
The Owner/Occupier,
Beside Sri Mallikarjuna Washing Center,
Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.

స్పీకింగ్ ఆర్డర్ మాత్రమే జారీ.. టౌన్‌ప్లానింగ్ చర్యలు శూన్యం..

OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER

To,

Sri. CHOEL BHERARAM
S/o CHOEL PUKARAMJI
HOUSE NO . 3-269, SURARAM X ROAD

| | |
|---|---|
| Application No / Permit No | 349349/GHMC/21057/2023 |
| Permit No. | 349349/11580/GHMC/2023 |
| Date | 01-12-2023 |

Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 79.85 Sq.Meters (95.5 Sq.Yds)situated at Plot No/House No: PLOT NO. 16 AND HOUSE NO 02-018/1/NR, Street/Road: Road, Locality: Suraram, Survey No: 112, Suraram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 01-12-2023
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:


| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Sri CHOEL BHERARAM | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 112 | Plot No | PLOT NO. 16 AND HOUSE NO 02-018/1/NR |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | Road | Locality | Suraram |
| 4 | Village Name | Suraram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |

నర్సాపూర్ రహదారిని ఆక్రమించిన అక్రమ నిర్మాణానికి సంబంధించిన అనుమతుల కాపీ..

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | Mandal Name | Quthbullapur | | | | | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | | | | | |
| 8 | District Name | Medchal - Malkajgiri | | | | | | |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | | | | | | | |
| 1 | Extent of Plot | 79.85 Sq.Mtrs (95.5 Sq.Yds) | | | | | | |
| 2 | Road Affected area | 45.3 Sq. Yards | | | | | | |
| 3 | Net Plot Area | 50.2 Sq. Yards | | | | | | |
| 4 | Floors | | Ground Floor | Upper Floor/s | | Parking Floor/s | | |
| a | Use | Sub-use | Area (Sq. Yards) | No | Area (Sq. Yards) | Level | No | Area (Sq. Yards) |
| b | Residential | Individual Residential Building | 0.0 | 2 | 60.0 | Stilt | 1 | 30.0 |
| 5 | No of floors | Stilt for Parking + 2 Upper Floor | | | | | | |
| 6 | Height | 6 Mts | | | | | | |
| 7 | Setbacks (Mts) | Front | Rear | | Side-I | | Side-II | |
| | | 3.0 | 0.0 | | 0.0 | | 0.0 | |
| 8 | No. of Rain Water Harvesting Pits | 1 | No. of Trees | | 3 | | | |
| D | MORTGAGE DETAILS | | | | | | | |
| 1 | Mortgage Area | N/A | | SRO | N/A | | | |
| 2 | Floors Handed Over | N/A | | Date | N/A | | | |
| 3 | Mortgage No | N/A | | Market Value | ₹ 8100.0 | | | |
| E | DETAILS OF PAYMENT | | | | | | | |
| 1 | 14% Open Space Contribution Charges On Prevailing Market Value | | | | ₹ 56922.4 | | | |
| 2 | Development Charges on site area as per G.O.Ms No.223 MA, Dt:30-08-2016 | | | | ₹ 5246.25 | | | |
| 3 | Compound Wall Fee | | | | ₹ 700.0 | | | |
| 4 | Rain Water Harvesting Charges | | | | ₹ 401.36 | | | |
| 5 | Vacant Land Tax | | | | ₹ 2195.58 | | | |
| 6 | Postage/ Advertisement Charges | | | | ₹ 100.0 | | | |
| 7 | Building Permit Fee | | | | ₹ 501.7 | | | |
| 8 | TS-bPASS User Charges | | | | ₹ 1000.0 | | | |
| 9 | Development Charges on Built Up Area as per G.O.Ms No.223 MA, Dt:30-08-2016 | | | | ₹ 6271.25 | | | |
| 10 | Betterment and external betterment Charges on built up area | | | | ₹ 5017.0 | | | |
| 11 | Regularization charges with ref to the land value | | | | ₹ 3357.6 | | | |

30 గజాల్లో నిర్మించాల్సి ఉండగా 95 గజాల్లో నిర్మాణం చేపడుతున్న నిర్మాణ అనుమతుల వివరాలు..




**జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ వ్యవస్థలో కొందరు అధికారుల చేతివాటానికి హద్దూ అదుపు లేకుండా పోతోంది..! తీసుకున్న అనుమతులకు, చేపడుతున్న నిర్మాణాలకు అస్సలు సంబంధం ఉండదు.. జీహెచ్ఎంసి సర్కిల్-26లో "ఎవరికి వారే యమునా తీరే" అన్న చందంగా తయారైంది అధికారుల తీరు.. టౌన్‌ప్లానింగ్ అధికారులను కూడా ఆదేశించలేని స్థితిలో సర్కిల్-26 డిప్యూటీ కమిషనర్ ఉండటం బాధాకరం..!ఒకవేళ చెప్పినా డిప్యూటీ సిటీప్లానర్ లెక్కచేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.. ఇక టిపిఎస్ సంగతి గత పదేళ్ళుగా అందరికీ తెలిసిందే.. గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 పరిధిలోని 129 సూరారం డివిజన్‌లో అనుమతులకు, నిర్మాణాలకు పొంతన లేకుండా పోతోంది.. అధికారుల కక్కుర్తికి అక్రమ నిర్మాణాలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.. గాజులరామారం సర్కిల్-26లో టౌన్‌ప్లానింగ్ అధికారికి హెూదాకు తగ్గట్టు విధుల్లో పారదర్శకత లేదని స్పష్టమవుతుంది.. పలు అక్రమ కట్టడాలను డిప్యూటీ కమిషనర్‌తో ప్రస్తావించినా, ప్రయోజనం శూన్యం.. అసలు టౌన్‌ప్లానింగ్ వ్యవస్థతో ఉప కమిషనర్‌కి సంబంధం ఉంటుందో లేదో అనే సందేహం కూడా వస్తుంది.. అక్రమ నిర్మాణాల ఫిర్యాదు ఏదైనా, వాళ్ళకే చెప్పమని డిప్యూటీ కమిషనర్ సర్ సెలవిస్తున్నారు.. కానీ టౌన్‌ప్లానింగ్ వ్యవస్థేమో అక్రమార్కులతో చేతులు కలిపి ప్రశ్నించే వారి ఫోన్‌లు ఎత్తరు, సమాధానం చెప్పరు..**

-

**మొదటి పేజి తరువాయి**

గాజులరామారం సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ బరితెగించి విధులు నిర్వర్తిస్తున్నారు.. డబ్బులు దండుకున్నారంటే..! అటువైపు కన్నెత్తి చూడరనే ఆరోపణలకు బలం చేకూరుస్తున్నారు.. టాస్క్ ఫోర్స్ చర్యల పేరుతో ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టమవుతుంది.. నిర్మాణ అనుమతులు, నిబంధనలు అంతా ఫార్మాలిటీ కోసమేనని నిరూపిస్తున్నారు.. గాజులరామారం సర్కిల్-26 సూరారం 129 డివిజన్ పరిధిలోని నర్సాపూర్ ప్రధాన రహదారిపై సెల్లార్‌తో అక్రమ నిర్మాణం..! సిద్ధి వినాయక నగర్‌లో ఐదంస్తుల అక్రమ నిర్మాణానికి స్పీకింగ్ ఆర్డర్‌లు జారీచేసి 5 నెల్లు.. నర్సాపూర్ హైవే పక్కన 30 గజాల్లో అనుమతి..! 100 గజాల్లో అక్రమ నిర్మాణం..! అక్రమ సెల్లార్ అదనం..! ఇదంతా టౌన్‌ప్లానింగ్ దోపిడీకి నిదర్శనం.. యధేచ్ఛగా సెల్లార్‌కి స్లాబ్ పూర్తి చేసి మొదటి అంతస్తుకు సిద్దమవుతున్నారు.. పెన్ పవర్ దినపత్రికలో గత నెల (2024-08-23న) వార్తా కథనంతో దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ అధికారులు బరితెగించి సహకరిస్తున్నారు.. సర్కిల్-26 హెడ్ ఉప కమిషనర్‌కి ఫిర్యాదు చేయగా, డిప్యూటీ సిటీ ప్లానర్‌ని అడగమని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం గమనార్హం..




## స్పీకింగ్ నోటీసులతో అధికారుల వసూళ్ళకు కళ్ళెదుటే సాక్ష్యాలు..?

"5 అంతస్తుల" అక్రమ నిర్మాణానికి "స్పీకింగ్ ఆర్డర్" జారీచేసిన అధికారులు భేరం కుదుర్చుకుని, చర్యల విషయాన్ని మరిచారు.. 5 నెలలు గడిచినా చర్యలు లేవంటే నమ్ముతారా..? ఏ మేరకు అధికారులు బరితెగించి వ్యవహరిస్తున్నారో చూడండి.. గాజులరామారం సర్కిల్-26 సూరారం 129 డివిజన్ సిద్దివినాయక నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా..! "గ్రౌండ్+5" అంతస్తులు నిర్మాణానికి టౌన్‌ప్లానింగ్ బహిరంగంగానే సహకరిస్తుంది.. సెట్‌బ్యాకులు లేకుండా "గ్రౌండ్+3" అంతస్తులు నిర్మించి 4వ అంతస్తుకు పిల్లర్‌లు కూడా రైజ్ చేసిన సమయంలో జీహెచ్ఎంసి అధికారులు "షో"కాజ్" నోటీసు నెం.5066/UC/TPS/C26/KPZ/ GHMC/2024 dt: 18.04.2024. జారీచేశారు.. అక్రమార్కుల నుండి సమాధానం రాలేదు.. ఆతర్వాత స్పీకింగ్ ఆర్డర్‌ను 27-04-2024న TS-BPASS చట్టం 2020 అండ్ GHMC చట్టం 1955 కింద స్పీకింగ్ ఆర్డర్ జారీచేశారు.. నెం.5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024.. అయితే స్పీకింగ్ ఆర్డర్ జారీచేసే నాటికి "గ్రౌండ్+3" అంతస్తులతో 4వ అంతస్తుకు పిల్లర్‌లు మాత్రమే ఉండగా..! టౌన్‌ప్లానింగ్ సౌజన్యంతో ప్రస్తుతం, మొత్తం "గ్రౌండ్+5" ఫ్లోర్‌లు పూర్తిచేసి బయట రంగులు లోపల పనులు చేపడుతున్నారు.. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమా..? అక్రమార్కులతో భేరం కుదుర్చుకోవడమా..? అనేది జీహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఐఏఎస్, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

## అక్రమ సెల్లార్‌తో.. హైవే ఆక్రమించి నిర్మాణం..

సూరారం ఎక్స్ రోడ్డు సమీపంలో నర్సాపూర్ హైవేకు ఓ వైన్ షాపు పక్కనే "95.5 గజాల్లో" ఓ వ్యక్తి..! స్టిల్ట్౦2 రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతులు తీసుకున్నారు.. ప్లాటు సైజు మొత్తం 95.5 గజాలు ఉన్నట్లు జీహెచ్ఎంసి పర్మిషన్‌లో పేర్కొన్నారు.. సదరు ప్లాటు నర్సాపూర్ హైవే హెచ్ఎండిఏ 200 ఫీట్ల ప్రపోజల్ రోడ్డు పక్కనే ఉంటుంది.. అయినప్పటికీ అధికారులు రెసిడెన్షియల్ అనుమతులు జారీచేశారు.. సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ అధికారులు రోడ్డు ఎఫెక్టెడ్ కింద "45.3 గజాలు" పోగా..! మిగిలిన "నెట్ ప్లాట్ ఏరియా 50.2 గజాలు"గా నిర్ధారించారు.. ఇందులోనూ మరో "3 మీటర్లు" సెట్‌బ్యాక్ ఫ్రంట్ సైడ్ వదిలి నిర్మాణం చేపట్టాలి.. మొత్తం మిగిలిన 30 గజాల్లో "ఇంటి నిర్మాణం చేపట్టాలి కానీ..! సదరు నిర్మాణ దారుడు, నిబంధనలకు తిలోదకాలు వదిలి..! దరఖాస్తు చేసుకున్న విధంగా, 95-100 గజాల ప్లాట్‌లో నిర్మాణం చేపడుతున్నారు.. వర్షాకాలంలో అక్రమ సెల్లార్ తవ్వడం నిషేధం అయినప్పటికీ.. దర్జాగా సెల్లార్ తవ్వకాలతో, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి పనులు సాగుతున్నాయి.. ఈ విషయంపై గత నెల (ఆగష్టు 23న) పెన్ పవర్ దినపత్రికలో ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు.. పర్యవేక్షణ లేకపోగా, సమాచారం చేరవేసినా..! గాజులరామారం టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేరు..

# ఈతను పాఠ్యాంశంగా చేర్చాలి..

## పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవిందర్ ముదిరాజ్..



ఎంపి ఈటెల రాజేందర్‌కి వినతిపత్రం అందజేస్తున్న సామాజిక కార్యకర్త..



- విద్యార్థి దశనుండే.. ఈతపై అవగాహన కల్పించి, నీట మునిగి మరణాలు నియంత్రించాలి..
- పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌కి వినతిపత్రం అందజేసిన సామాజిక వేత్త..
- ఈత తెలిసిన విద్యార్థులకు మార్కులతో ప్రోత్సహిస్తే నీటిలో మరణాలు అరికట్టవచ్చు..
- సుమారు 15 ఏళ్ళుగా పోరాడుతున్న రవిందర్ ముదిరాజ్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 22:** ఈత ఒక సాధనంగా పాఠ్యాంశంలో చేర్చాలని, చెరువులు, బావుల్లో,నీటిలో మరణాలను నియంత్రించాలని పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త కోలా రవిందర్ ముదిరాజ్,మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్‌కి వినతిపత్రం అందజేశారు.. కుత్బుల్లాపూర్ పర్యటనలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటెలను రవిందర్ ముదిరాజ్ కలిశారు..

ఈతపై అవగాహన లేమితో ప్రతియేటా విద్యార్థులు, యువకులు, పెద్దలు, వయసు తారతమ్యం లేకుండా మృత్యువాత పడుతున్నారని, ముఖ్యంగా ఈతరం పిల్లలకు ఈతపై అవగాహన ఎంతో అవసరమని రవిందర్ ముదిరాజ్ అన్నారు.. ఈత అనేది ఒక సాధనగా గుర్తించి విద్యార్థి దశనుండి నేర్పించాలని, అందుకు ప్రభుత్వాలు దృష్టి సారించి ప్రత్యేకంగా పలు సబ్జెక్టుల్లో, ఈతను కూడా పాఠ్యాంశంగా చేర్చాలని అన్నారు.. ఈత తెలియక పోవడంతో ప్రతియేటా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 1000ను%శీ%డి, 1500, మంది యువకులు, విద్యార్తులు నీట మునిగి మృతి చెందుతున్నారని ఎంపి ఈటెల రాజేందర్‌కి విన్నవించారు.. దేశవ్యాప్తంగా సగటున 50 నుండి 60 వేల మంది, నీట మునిగి, చనిపోతున్నారని వ్యక్తం చేశారు.. ఈతను విద్యార్థి దశనుండి ప్రోత్సహించే విధంగా విద్యార్థులకు 3వ తరగతి నుండి 10 తరగతి వరకు, సోషల్, సైన్స్‌లో అదనంగా 2 మార్కులు ఇవాలని తెలిపారు.. కేద్ర, రాష్ట్ర, ప్రభుత్యాలతో, ఈతను ప్రస్తావనకు తీసుకురావాలని ఆయనను కోరారు.. 15 ఏళ్ళుగా, వైఎస్సార్ మొదలు, కేసీఆర్ వరకు, కూడా, వినతి పత్రాలు, ఇచ్చినట్లు తెలిపారు.. ఇప్పుడు తమరు ఎంపిగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సామాజిక కార్యకర్త, పర్యావరణ,ప్రేమికుడు, కోలా రవీందర్ ముదిరాజ్ వినతిపత్రం అందజేశారు..

# బాలగంగాధర్ తిలక్.. చిత్రపటానికి పాలాభిషేకం..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ నేత పీసరి కృష్ణారెడ్డి..

## భగవద్గీత జాగరణ ఫౌండేషన్ అధ్యక్షులు గుడ్ల జగదీశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం..





**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 22:**బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని పలు వినాయక మండపాల వద్ద స్వతంత్ర అమరయోధులు బలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు.. భగవద్గీత జాగరణ ఫౌండేషన్ అధ్యక్షులు గుడ్ల జగదీశ్ ఆధ్వర్యంలో ఆదివారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కృష్ణారెడ్డి తెలిపారు..

బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 200 సంవత్సరాలుగా తిష్ట వేసుకొని కూర్చున్న బ్రిటీషు పాలకులను పారద్రోలి దేశాన్ని కాపాడడానికి..! బాలగంగాధర్ తిలక్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.. ప్రజలు ఇళ్లలో జరుపుకునే వినాయక పూజలని.. బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టడానికి తిలక్ ప్లాన్ రూపొందించారు. గ్రామాల్లో అందరు కలిసి వీధులలోకి వచ్చి ఒకే చోట ప్రజలను ఏకం చేసి గణేష్ ఉత్సవాలను ప్రారంభించిన స్వతంత్ర సమర యోధులు బాల గంగాధర్ తిలక్ అంటూ కొనియాడారు.. కులాలకు అతీతంగా ప్రతి బస్తిలో హిందువులలో కనీసం చైతన్యం వచ్చింది అంటే అందుకు తిలక్ కారణమని అన్నారు.. నేడు బాలగంగాధర్ తిలక్‌ని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిహబౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో వివిధ వినాయక మండపాలవద్ద వైభవం గా పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు... ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ దుండిగల్ ఖండ కార్యవహా బి లక్ష్మారెడ్డి, శివ,నాగ శేషు,తిరుపతి రెడ్డి, సత్యాచారి, తలారి శ్రీశైలం, ప్రసాద్, బాలకృష్ణ, ఆంజనేయులు చారి తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టాలి..

## యూనియన్‌లకు అతీతంగా ఈ ప్రక్రియ ప్రారంభించాలి:మోతె వెంకట్ రెడ్డి..



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి..




సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు బాలరాజు గౌడ్..

- సూరారం గ్రాంలోని వివిపి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయం..
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి హాజరయ్యారు..
- జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి పాల్గొన్నారు..
- ప్రతిక ఒక్క జర్నలిస్టు సహకరించాలని కోరిన జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు..

### యూనియన్‌లకు అతీతంగా వివరాలు సేకరణ: గడ్డమీది బాలరాజు..

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైందని జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు.. జిల్లాలో సేకరిస్తున్నటువంటి జర్నలిస్టుల వివరాలను మీడియా అకాడమీకి అందజేస్తామని జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజ్ స్పష్టం చేశారు.. వచ్చే(అక్టోబర్) నెలలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని కోరారు.. యూనియన్‌లకు అతీతంగా మండలాలు నియోజకవర్గాల వారిగా

ప్రాతిపదికన లిస్టులను తయారు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి, ప్రెస్ క్లబ్‌ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 22:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపుకై యూనియన్ పకడ్బందీగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సూరారం వి.ఐ.పి ఫంక్షన్ హాల్లో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మునిపెన్నడూ లేని విధంగా జర్నలిస్టులకు హౌసింగ్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం జీవోలు జారీ చేసేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తుందని అన్నారు.. ఇది ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.. ప్రభుత్వం పెద్దలు చూపిస్తున్న మార్గదర్శకాల మేరకు సమాజంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.. నియోజకవర్గ, మండలాల వారిగా సమావేశాలను నిర్వహించి వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాల్సిన బాధ్యత మనపైనే ఉందని తెలిపారు.. వారం రోజుల్లో ప్రాంతాలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియను చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు..



జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి..



# సమాజం మార్పు యువతతోనే సాధ్యం: మంత్రి జూపల్లి

**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలో మూడవ రోజు అంతర్జాతీయ యువ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా టూరిజం కల్చరల్ మంత్రి జూపల్లి కృష్ణారావు, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు...ఈ సమ్మేళనంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ.... ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత హాజరవ్వడం గొప్ప విషయమన్నారు. ప్రస్తుతం సమాజంలోని సమస్యలకు మనుష్యుల ఆలోచనలే కారణం అన్నారు. మెడిటేషన్ ద్వారా మనుషుల్లో ప్రశాంతతతో మంచి ఆలోచనలు వస్తాయన్నారు. ధ్యానం అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. యువత మానవత్వం, సమానత్వం, దయాగుణాలు అలవర్చుకోవాలన్నారు. యువత తల్చుకుంటే ఎలాంటి మార్పునైనా తీసుకురాగలదాన్నారు. కన్హా భూమి అద్భుత ప్రదేశమన్నారు.ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతు... కన్హా శాంతి వనం కారణంగా

ఇక్కడ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. రామచంద్ర మిషన్ వారు ఇక్కడ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇంత పెద్ద మెడిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి ఇక్కడి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. ప్రభుత్వం తరపున కన్హాకు అన్నీ విధాలుగా సహాయ సహకారాలుంటాయిన్నారు. ఈ సమ్మేళనం కన్హా అధ్యక్షులు దాజి ఆధ్వర్యంలో మూడు జంటలు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇందులో రెండు జంటలు కొరియన్ జంటలు కాగా, ఒక జంట తెలంగాణ కు చెందిన వారున్నారు.

## ఎందరికో ఆదర్శం సీతారాం ఏచూరి జీవితం.

1టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.





**హైదరాబాద్ పెన్ పవర్:**భారత దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరిది కీలకపాత్ర అని, వామపక్ష ఐక్యత, లౌకికతత్వ పరిరక్షణకు ఆయన పార్లమెంట్‌లోనూ, బయటా విశిష్ట పాత్ర పోషించారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తెలిపారు. కొత్తగూడెం కమ్మ సత్రంలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంస్మరణ సభలో పాల్గొన్న నాగా సీతా రాములు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కమ్యూనిస్టు ఉద్యమ సారథిగా సీతారాం నిర్వహించిన పాత్ర మరువలేనిదని కొనియాడారు. సమాజ మార్పు కోసం విద్యార్థి దశ నుంచే సోషలిజం మార్గాన్ని ఎంచుకుని తాను ఎత్తిన ఎర్ర జెండాను దించకుండా ఉద్యమించిన యోధుడని తెలిపారు. ప్రజా స్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు ఎంతో కృషి చేశారన్నారు. ఎస్ఎఫ్ఐ గా కమ్యూనిస్ట్ జీవితాన్ని ప్రారంభించిన ఆయన కడవరకు అదే సిద్ధాంతాన్ని పాటించారని, జాతీయ స్థాయిలో బీజేపీ చేస్తున్న అరాచకాలను ఎదుర్కొనే సమయంలో ఆయన లేని లోటు స్పష్టంగా కనపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.



**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్నటువంటి అక్షయ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం కొర్రాజుల గుట్ట స్కూల్లో( నన్నపనేని మోహన్ స్కూల్) 10 వ తరగతి 1990-91 సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు, ఈ యొక్క కార్యక్రమానికి తోటి విద్యార్థిని, విద్యార్థులు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఏలూరు, భీమవరం, ఖమ్మం, సుమారు వందమంది ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొన్నారు, యొక్క అపూర్వక కలయికను ఉద్దేశించి విద్యార్థినీ, విద్యార్థులు, చాలా సంతోషం గా ఉందని 33 సంవత్సరము తర్వాత కలవడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థిని, విద్యార్థులు వారి యొక్క సంతోషాన్ని ఆనంద పరవశమై వ్యక్త పరిచినారు, ఈ యొక్క కార్యక్రమంలో చీకట్ల శరత్ బాబు, సిద్ధాంతపు వాసు, ఎర్రం శెట్టి పరశురాం, పంద సత్యానంద్, డేగల కిరణ్ కుమార్, కామెర్ల రవి, కటారి కృష్ణారావు, బర్ల ప్రభాకర్, కడాలి నాగరాజు, కుంచాల సదానందం, కిలిమి రామ్మోహన్ రెడ్డి, శ్రీపాద పావని, గోవ్వాల కనకదుర్గ, సత్య అనంతలక్ష్మి, నీలిమ, రాజ్యలక్ష్మి, సూర్య ప్రభ, స్వర్ణ లత, లలిత, కనక శ్రీ, సరస్వతి, పద్మజ, ఒగ్గు సంపత్ కుమారి, గంజి నాగ వెంకట లక్ష్మి, రామలక్ష్మి, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రయాణసేవలు అందిస్తున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.




1సంక్షేమ బోర్డు కోసం కేంద్రపై రవాణారంగా కార్మికులు పోరాడాలి.

1 రవాణారంగ కార్మికులపై భారాలు మోపుతున్న మోడీ సర్కారుపై ఉద్యమించాలి.

1కార్మికవర్గం పక్షాన ఏఐటీయూసీది సుదీర్ఘ పోరాట చరిత్ర.

1 హక్కులు సాధించేది ఎర్రజెండానే.

1సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

1ప్రారంభమైన ఆటో వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు.

1ఆటోలతో భారీ ర్యాలీ, ఎరుపెక్కిన కొత్తగూడెం పట్టణం.

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్టీసీ సంస్థకు ధీటుగా మారుమూల పల్లెలకు సైతం ప్రజలకు ప్రయాణ సేవలందిస్తున్న ఆటో, క్యాబ్ కార్మికులను ఆదుకోవాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, ఆ భాధ్యతను విస్మరించి పన్నులు, ఫైన్ల పేరుతో కార్మికులను దోచుకునే పనిలో పాలకులు ఉన్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ ఆటో, క్యాబ్ అండ్ ప్రైవేట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర తృతీయ మహాసభలు కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో ఆదివారం ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి కొత్తగూడెం క్లబ్బు వరకు కార్మికులు తమ ఆటోలు, ప్రైవేట్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు ప్రదర్శించిన ఎర్ర జెండాలతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. క్లబ్ ఆవరణలో ఏఐటీయూసీ జాతీయ నాయకులు వి ఎస్ బోస్ జెండాను ఎగురవేసి మహాసభలను ప్రారంభించారు. మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రవాణారంగ కార్మికులను దోచుకోవడమే పనిగా పెట్టుకుందని, రోడ్డు సేఫ్టీ చట్టాలు, అపరాధ రుసుములు, పన్నుల పేరుతో కార్మికుల జేబులు కొల్లగొడుతూ ఖజానా నింపుకుంటోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచు కార్మికులపై భారం మోపుతున్నారని, అన్ని వసతులపై జీఎస్టీ విధిస్తున్న కేంద్రం పెట్రోల్, డీజిలుపై ఎందుకు జీఎస్టీ విదించరో సమాధానం చెప్పాని, ఈ విధానం ఇంధన కంపెనీలకు మేలుచేసేందుకేనని విమర్శించారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు తరహాలో దేశవ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న రవాణా రంగ కార్మికుల సంక్షేమ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్న కేంద్రం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తిరగ బడితేనే న్యాయం జరుగుతుందని కూనంనేని అన్నారు. ఏఐటీయూసీ అనుబందంగా ఏర్పడిన ఆటో రిక్షా వర్కర్స్ యూనియన్ ఐదు దశాబ్దాలుగా కార్మికుల పక్షాన పోరాడుతోందని, అనేక హక్కులు సాధించిపెట్టింది తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో, క్యాబ్ కార్మికులకు ప్రతి నెల రూ.12 వేల ఆర్థికసాయం అయిందించి ఆదుకోవాలని, భీమా సౌకర్యం కల్పించాలని, బీమాను రూ.10 లక్షలకు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో రవాణా రంగ కార్మికుల ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడేందుకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి ఎస్ బోస్, ఎస్ బలరాజు, బి వెంకటేష్, నరాటి ప్రసాద్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మహాసభలో సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, పెరబోయిన మోహన్ రావు, దేవరకొండ శంకర్, వి పూర్ణచందర్ రావు, జి రామకృష్ణ, భూక్య దస్రు, కందుల భాస్కర్, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో జిల్లా ఫస్ట్ సాధించిన యూనివర్సల్ విద్యార్థిని.

**హైదరాబాద్ పెన్ పవర్:**సెప్టెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి సాధించి శభాష్ అనిపించుకున్నాడు స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత అనే విద్యార్థిని. చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన రక్షిత అనే విద్యార్థినికి శనివారం రాత్రి హైదరాబాద్ లోనే చిన్న జేయ స్వామి ఆశ్రమంలో బహుమతి ప్రధానం చేశారు. రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత మొదటి స్థానం సాధించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ రావడంతో బహుమతి ప్రధానాని శనివారం రాత్రి నిర్వహించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల విద్యార్థులలో చిత్రలేఖనంలో ఉన్న ప్రావీణ్యతను వెలుగు తీయడం కోసం జరిగిన రాష్ట్ర స్థాయి




చిత్రలేఖన పోటీల్లో రక్షిత చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రోత్సాహక సన్మానం తీసుకోవడం గమనియం. హైదరాబాదులో శనివారం చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముచ్చింతాల్ లో రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో చిన్న జియర్ స్వామి చేతులు మీదుగా బహుమతులు సాధించటం గర్వనీయమని రక్షిత తల్లిదండ్రులు అంటున్నారు. ఈ సందర్భంగా రక్షిత కు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర బాధ్యుడు యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా రాష్ట్ర స్థాయి బాధ్యులు పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన రక్షితను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ టీ కె ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, రవి, పీఈటి నాగేశ్వరరావు, రమేష్, అరుణ మనిషా, నాగమణి, భద్రకాళి, రోహిణి, బి జాన్ బి, లావణ్య, మణి, శ్రావణి, ఝాన్సీ, సిరి, రమ్య, మరియు వివిధ ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం.






**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం రోజు ఆలేరులో పట్టణంలోని ఏ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహకార చేనేత శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఐనాల చైతన్య రెడ్డి,వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్,డైరెక్టర్లు గా ఎన్నికైన వారందరూ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అంతకుముందు ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి డప్పు చప్పుళ్ళు,కోలాటం,బోనాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ నుండి ఫంక్షన్ హాల్ లో భారీ సభ నిర్వహించారు..

# రోడ్డు ప్రమాదంలో ప్రమాదంలో వ్యక్తి మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన జూకంటి చిన్న ఐలయ్య ఆదివారం భువనగిరి సమీపంలోని హైవే రోడ్డుపై ప్రమాదవశాత్తు మృతి చెందాడు. తన బావ రావుల బీరయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యూ టర్న్ చేసుకునే క్రమంలో అదే సమయంలో వేగంగా కారు వచ్చి వీరిని ఢీ కొట్టింది. తీవ్ర గాయాల పాలైన చిన్న ఐలయ్య ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ విషయంపై భువనగిరి పోలీసులు కేసు నమోదు చేసారు.

# అంబేద్కర్ మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర చేగుంటలో







**హైదరాబాద్ పెన్ పవర్:**చేగుంటమండలపట్టణ కేంద్రము లో ఆదివారం నాడు మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నలపోచమ్మ బోనాల జాతర మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో కర్నే రాములు కర్నే నర్సింలు సిరిగోజి దుర్గయ్య సిరిగోజి రమేష్ సిరిగోజి రవి సిర్గోజి సత్యనారాయణ సిరిగోజి నర్సింలు మాల సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజల అందరిపై ఉండాలి



● మాజీ జడ్పీటిసి బూఖ్య నీలా మంజు నాయక్



**హైదరాబాద్ పెన్ పవర్:**ముత్యాలమ్మ తల్లి దీవెనలు చెన్నాయపాలెం గ్రామ ప్రజలందరికీ ఉండాలని మాజీ జెడ్పిటిసి భూఖ్య నీలా మంజు నాయక్ అన్నారు. ఆదివారం
మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ముత్యాలమ్మ పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు అనంతరం ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య మంజు నాయక్ మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి చాలా మహిమగల తల్లి అని ఈ పండుగ ను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు భూక్యా నాగు నాయక్ బానోతు నాగు నాయక్ భూక్యా భరత్ నాయక్ చెన్నై పాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోతు పున్నా నాయక్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ ఆలీ నాయక్ నాగార్జున నాయక్ లోకనాథం నాయక్ మాంగు నాయక్ తులసి రాం నాయక్ శ్రీను నాయక్ హనుమాన్ సింగ్ బజ్జు నాయక్ మాలోత్ బాబు నాయక్ రాగ్య నాయక్ చింటూ నాయక్ సతీష్ నాయక్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు సోషల్ మీడియా ఇన్చార్జి ఈశ్వర్ నాయక్ గ్రామ యువకులు మహిళలు అధిక సంఖ్యలో ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ, దేవాదాయ- ధర్మాదాయశాఖ వారు తలపెట్టిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రాంగణములో గల కళావేదిక పై బి. సుశీలదేవి, హైద్రాబాద్ వారిచే హరికథను శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణం పార్ట్-1 కాలక్షేపం నిర్వహించబడినది. ఇట్టి హరికథా కాలక్షేపం కథను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వీరు వినిపించిన హరికథ భక్తులను ఎంతగానో అలరించింది.

# రాష్ట్ర ఉత్తమ 108 పైలెట్స్ గా సోమేష్, అరుణ్ నాయక్

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ఉత్తమ 108 పైలెట్లు గా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బొంగర్ల సోమేశ్, బీరవత్ అరుణ్ నాయక్ లు అవార్డులు దక్కించుకున్నారు. అత్యవసర సేవా విభాగంలో ఉన్న 108లో గత 16సంవత్సరాలుగా పనిచేస్తూ, క్షతగాత్రులను రక్షించడంలో, సకాలంలో ఆసుపత్రికి చేర్చడంలో, ప్రధమ చికిత్స అందించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వారి సేవలను గుర్తించిన ప్రముఖ సంస్థ స్టార్ పైలెట్ అవార్డులను ఇచ్చి గౌరవించింది. జిల్లా సూపర్వైజర్ మధు, ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ సమక్షంలో అవార్డుని ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థుల ప్రతిభ



**హైదరాబాద్ పెన్ పవర్:** షాద్ నగర్ పట్టణం లోని గ్రీన్ గార్డెన్ ఫంక్షన్ హల్ జరుగుతున్న ఓపెన్ నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ -2024 పోటీలో షాద్ నగర్ లోని న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి మెడల్స్, సర్టిఫికెట్ లు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు. న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రుస్లీ ) మాట్లాడుతూ పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదగాదడనికి కుంగ్ ఫు ఎంతో దొహద పడుతుందని తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంది...





**- రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి...**
**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని, రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం రోజున ఆలేరు లోని ఏఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రోడ్లు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొనీ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుంటున్నామన్నారు.ఇప్పటివరకు రైతు ఖాతాలో 7650 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలను కూడా మాఫీ చేయడం జరిగిందని అన్నారు.ప్రధానంగా నల్లగొండ జిల్లా లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని అన్నారు. జిల్లాలో వివిధ శంకుస్థాపన కార్యక్రమాలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రితో కలిసి వస్తానని తెలిపారు.ఇక్కడికి వచ్చిన రైతు సోదరీ సోదరీమణులకు నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. త్వరలో వ్యవసాయ మార్కెట్ కు వ్యవసాయ గిడ్డంగులను మంజూరీ చేయిస్తానని తెలిపారు..తెలంగాణ వస్తే త్రాగునీరు, సాగునీరు ,ఉద్యోగ అవకాశాలు వస్తాయని, భావించామని అందుకు అనుగుణంగా మా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చైర్మన్లు, వైస్ చైర్మన్ లు, డైరెక్టర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ పదవిని బాధ్యతగా చూసుకోవాలని, బాధ్యతగా భావించినప్పుడే ప్రజలకు సేవ చేయగలుగుతారని మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. మార్కెట్ అభివృద్ధికి రైతు శ్రేయస్సుకు పాటుపడాలని మంత్రి కోరారు.అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్క ఊరిలో ఉన్న సమస్యల గురించి నాకు తెలుసునని అన్ని సమస్యలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,గ్రామాలు బాగుంటాయని మంత్రి తెలిపారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటును ఇవ్వడం జరిగిందన్నారు. అనిమహిళలకు సమచిత స్థానం కల్పిస్తున్నామని, దానిలో భాగంగా మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, పాలకులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మంత్రులకు వినతి పత్రం ఇచ్చిన డివిజన్ సాధన కమిటీ





**హైదరాబాద్ పెన్ పవర్:**ఆలేరు ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినట్టి ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ,ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్,పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.పార్లమెంట్ సభ్యులుగా ఉన్నపుడు జీడికల్ రోడ్ లో అండర్పాస్ బ్రిడ్జ్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేశారని,ఆలేరు ప్రాంత అభివృద్ధిలో భాగంగా ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు కోరగా తప్పకుండా ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం,కమిటీ నాయకులు ఆర్.జనార్ధన్,చెక్క వెంకటేష్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు బాంబే రవి, ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి కుమార్,మొరిగాని చంద్రశేఖర్,పంగ రవి,బేతి నర్సింహులు, చోళ్లేటి ప్రకాష్,అంజి బాబు, కామిటికారి అశోక్,ఐత వెంకటేష్, మాలోత్ మోతీలాల్,సముద్రాల సత్యం,అంబటి జగన్,గొట్టిపాముల శ్రీనివాస్ రాజు,మణికంఠ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ కమిటీ మహిళా భక్తులకు చీరలు కానుకగా ఇచ్చిన తాజా మాజీ సర్పంచ్ నగేష్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆత్మకూరు ఎం: మండల కేంద్రం ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రోత్సవ వేడుకలలో కోలాటం ఆడే మహిళా భక్తులకు కమిటీ సభ్యుల కోరిక మేరకు తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ స్వప్న గారు చీరలను కానుకగా ఇచ్చారు.అదే విధంగా యువకులకు దాతలు రంగ సత్యనారాయణ, మొలుగురి కర్ణకర్, మజ్జిగ బలరాం,మజ్జిగ లక్ష్మణ్ గార్లు లాల్చీలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నగేష్ గారు మాట్లాడుతూ... భగవంతుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని భక్తి శ్రద్ధలతో గణ నాధుని నిమజ్జనం వేడుకలను పండుగ వాతావరణంలో సంతోషంగా శాంతియుతంగా అందరూ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లోడి మహేష్,ప్రధాన కార్యదర్శి చేపూరి సాయి,ఉపాధ్యక్షులు లోడి మణికంఠ,ఓల్డ్ సిటీ గణేష్ శాశ్వత అన్న ప్రసాద వితరణ దాత జన్నాయికోడే యుగేందర్ కమిటీ సభ్యులు కోరే మల్లేష్,తవిటీ వెంకన్న,సాధు కార్తీక్, మల్ల క్రాంతి,తొండల అనిల్,పంజాల రాజు,కోరే మహేష్,లోడి నిఖిల్,నాతి సాయి ప్రసాద్, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు...

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి






**హైదరాబాద్ పెన్ పవర్::**ప్రతి జర్నలిస్ట్ కి టీ జే యూ అండగా ఉంటుంది
తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా
ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశానికి టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హాజరయ్యారు.
ఈ సమావేశం ఆత్మకూరు మండల అధ్యక్షులు గద్దం నాగరాజు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.
జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి టీ జే యూ అండగా ఉంటుందని అన్నారు . జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టీ జే యూ అని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు.
జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ పథకంలో ఇల్లు కట్టించి ఇవ్వాలని, జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ,జర్నలిస్ట్ లకు గౌరవ వేతనం కూడా ఇవ్వాలని,జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు రూ.15 వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు.
సమావేశం అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ జిల్లా మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , వస్పుల నరేష్ , నోముల మల్లేష్ గౌడ్ , నోముల క్రాంతి గౌడ్ , టీ జే యూ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి , టీ జే యూ మండల కార్యదర్శి సూదగాని హరికృష్ణ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు చిలుకూరి మోహన్ , సూరిగళ్ల రమేష్ , టీ జే యూ అడ్డగుడూర్ మండల అధ్యక్షులు చింత సుధాకర్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి కాటుకూరి వేణు , టీ జే యూ తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు పిడుగు బాబు , టీ జే యూ మోట కొండూరు మండల ఉపాధ్యక్షులు అక్బర్ , టీ జే యూ మోత్కూర్ మండల కమిటీ సభ్యులు చింతల నర్సయ్య , జక్కుల పరుష రాములు , తదితరులు పాల్గొన్నారు .

# యాదగిరిశున్ని దర్శించుకున్న మంత్రులు,తుమ్మల నాగేశ్వరరావు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.



**హైదరాబాద్ పెన్ పవర్:**యదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని ఆదివారం రోజు ఉదయం తెలంగాణ వ్యవసాయ సహకార,చేనేత శాఖ జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా యాదగిరిగుట్టకు చేరుకున్న మంత్రులకు,ఎంపీ ,గారికి ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## రేషనలైజేషన్ జీవోను మార్చాలి :టీయుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య




**హైదరాబాద్ పెన్ పవర్:**ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జీవో 1267 అమలు చేయాలని పాఠశాల విద్యా డైరెక్టర్ జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇవ్వడం సరికాదని ఆ జీవోను ప్రకారం చేసే సర్దుబాటు ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని (టీయూటీఎఫ్) తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు లచ్చుమల్ల వెంకన్న,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య,ప్రదాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య,కోశాధికారి పాల్వంచ హరికిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయం అని ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాద్యాయులుండే విధంగా,40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని వారు కోరారు.నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ప్రభుత్వం రేషనలైజేషన్ నిబంధనలు తీసుకురావాలని వెంటనే ఆ విధమైన ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లేదంటే ప్రతీ గ్రామంలో బడి ఉండాలనే ప్రభుత్వ ఆలోచనను నీరు కార్చినట్లవుతుందని ప్రాథమిక స్థాయిలో బడులు మూతపడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య, కోశాధికారి పాల్వంచ హరికిషన్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు.

## పెద్దమ్మతల్లి ని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు.




**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్న ప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి, సిబ్బంది పర్యవేక్షించారు.

## డెంగ్యూ పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

1ఇద్దరు చిన్నారుల మృతి బాధాకరం
1సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
1వి. కోట ఘటన పై స్పందించిన ఎమ్మెల్యే అమర్



**హైదరాబాద్ పెన్ పవర్:** డెంగ్యూ నివారణపై అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన అధికారులు చర్యలు చేపట్టాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఆదేశించారు. వి.కోట మండలంలో వారం రోజుల ఇద్దరు చిన్నారులు డెంగ్యూ భారినపడి మృతి చెందడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. వీ.కోటలోని బాబూజీ వీధికి చెందిన ఫాతిమా డెంగ్యూతో ఆదివారం మృతి చెందడంపై ఆయన తీవ్రంగా పరిగణించారు. బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామపంచాయతీ కేంద్రంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ విషయమై ప్రసంగించారు. వారం రోజులు వీ.కోటలో ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులు మృతి చెందడం బాధాకరమని అధికారులు వెంటనే పారిశుద్ధ్య చర్యలతో పాటు డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలందరూ సీజనల్ వ్యాధులు పట్ల ప్రమాదంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా వైద్యశాఖ అధికారులతో సైతం చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపేలా చూడాలి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ .




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదివారం పాల్వంచ పట్టణం శ్రీనివాస కాలనీలోని మినీ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ప్రతిభ కనబరచాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నేటితరం విద్యార్థులు సెల్ఫోన్స్లు, యూట్యూబ్లో నిమగ్నమై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా ఆసక్తితో చదువుతూనే, అటు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటే వారిలో మానసిక వికాసం తో పాటు దేహదారుఢ్యం వికసిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా భవిష్యత్తు యువతరం ఆరోగ్యవంతంగా, ఉత్సాహంగా తమ లక్ష్యంలో రాణించ వచ్చని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, అన్నం వెంకటేశ్వర్లు, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు..

## ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మేన్,చైతన్య రెడ్డి,డైరెక్టర్ మైసయ్య ను సన్మాంచిన గడ్డం సిద్దులు.....





**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ బెడగ బుడగ జంగాల నాయకుడు కొలనుపాక గ్రామానికి చెందిన మోతే మైసయ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సిద్ధులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మైసయ్య మాట్లాడుతూ నాకు డైరెక్టర్ పదివి ఇచ్చిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు, ఆదివారం నాడు ప్రమాణ స్వీకారం వచ్చిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఎప్పటికప్పుడు రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి పరిష్కారం దిశగా పనిచేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండపల్లి మహేష్ గౌడ్,విజయలక్ష్మీ,ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.